మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

2025 జూలై 3న

అర్ధరాత్రి అసాధారణ ఓటింగ్ పై ఈసీకి వైయస్సార్ సీపీ ఫిర్యాదు

2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఏపీలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) సాంకేతిక పనితీరులో మాయాజాలం, ఈవీఎంలలో పోలైన ఓట్లకు (ఫారం17 ప్రకారం) లెక్కించిన ఓట్లకు (ఫారం 20) మధ్య భారీ వ్యత్యాసం ఉండటం, అదే రోజు రాత్రి ఈసీ తొలుత ప్రకటించిన పోలింగ్ శాతానికి, ఆ తర్వాత నాలుగు రోజులు గడిచాక ప్రకటించిన పోలింగ్ శాతానికి మధ్య దేశంలోనే అత్యధికంగా భారీ తేడా ఉండటం,.. తొలుత ప్రకటించిన దానితో పోలిస్తే అనూహ్యంగా ఏకంగా 12.54 శాతం పెరగడం.. దీనివల్ల సగటున ఒక్కో శాసనసభ స్థానంలో 28 వేల ఓట్లు, లోక్ సభ స్థానం పరిధిలో 1.96 లక్షల ఓట్లు పెరగడం.. అంతిమంగా ఇది 87 శాసనసభ స్థానాల పరిధిలో గెలుపోటములు నిర్దేశించడం.. తదితర అంశాలపై 2025 జూలై 3న వైఎస్సార్సీపీ (YSRCP) నేతల బృందం కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. పలు నియోజకవర్గాల్లో ఈవీఎంల పనితీరు అనుమానాస్పదంగా ఉందన్న అంశాన్ని సాక్ష్యాధారాలతో సీఈసీ ముందు ఉంచింది. ఈవీఎంలపై సర్వత్రా అనుమానాలు రేకెత్తుతున్న నేపథ్యంలో వాటిని పక్కన పెట్టి బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ ను సీఈసీ దృష్టికి తీసుకువచ్చింది. ఢిల్లీలో వైవీ సుబ్బారెడ్డి, పి. మిథున్ రెడ్డి, బెల్లాన చంద్రశేఖర్‌లతో కూడిన ఈ ప్రతినిధి బృందం ఎన్నికల కమిషన్‌ను కలిసి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సరళిపై పలు కీలక ఆధారాలను అందించింది.

ఓట్ల చోరీపై తొలిపోరు వైయస్సార్ సీపీదే..

వైఎస్సార్సీపీ నేతలు ఈసీ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానాంశాలు, సాక్ష్యాలు ఇవే:

- **ఓట్ల శాతంలో భారీ వ్యత్యాసం:** ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ ముగిసే చివరి గంటలో (సాయంత్రం 6 గంటల తర్వాత) అనూహ్యంగా సుమారు 51 లక్షల ఓట్లు పోలయ్యాయని, ఇది తీవ్ర అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.
- **ఈవీఎం బ్యాటరీ చార్జింగ్ మాయాజాలం:** పోలింగ్ ముగిసే సమయానికి కొన్ని ఈవీఎంలలో బ్యాటరీ చార్జింగ్ 40% నుండి 80% వరకు ఉండగా, దాదాపు 40 రోజుల తర్వాత కౌంటింగ్ నాటికి అది 98% నుండి 99% కి పెరగడంపై సాంకేతిక నిపుణుల సమక్షంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.
- **ఒకే బూత్‌లో ఎంపీ, ఎమ్మెల్యే ఓట్ల తేడాలు:** హిందూపురం నియోజకవర్గంలోని బూత్ నంబర్ 28లో వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థికి 472 ఓట్లు వస్తే, అదే పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి కేవలం 1 ఓటు మాత్రమే రావడం వంటి అసాధారణ వ్యత్యాసాలను సాక్ష్యంగా చూపారు.
- **రాయచోటి నియోజకవర్గం:** రాయచోటి అసెంబ్లీ స్థానంలో గత చరిత్రకు భిన్నంగా తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా అకస్మాత్తుగా 30,000 ఓట్ల వరకూ పెరగడం అనుమానాస్పదంగా ఉందని తెలిపారు.
- **నియోజకవర్గాల్లో వీవీప్యాట్ (VVPAT) స్లిప్పులను** వెరిపై చేయాలని, కీలక పోలింగ్ కేంద్రాల సీసీటీవీ ఫుటేజీని పరిశీలించాలని వైయస్సార్ సీపీ కోరింది.

ఫిర్యాదులు వెనక్కి తీసుకోవాలని అధికారుల ఒత్తిడి

- పోలింగ్ ముగిసిన 21 రోజుల తర్వాత కూడా కొన్ని ఈవీఎంల బ్యాటరీ స్థాయి 99 శాతం చూపడంపై అప్పట్లో వైయస్సార్ సీపీ నాయకులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స అప్పలనరసయ్య సందేహాలు వ్యక్తం చేశారు.ఎన్నికల్లో ఉపయోగించిన బ్యాటరీలను పరిశీలించాలని, వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలని, పోలింగ్ కేంద్రాల సీసీటీవీ దృశ్యాలను అందించాలని వారు కోరారు.
- ఫిర్యాదుదారులు కోరిన పరిశీలనకు బదులుగా కొత్త బ్యాటరీలతో మాక్ పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.
- కొత్త బ్యాటరీతో సుమారు 1,400 ఓట్ల మాక్ పోలింగ్ నిర్వహించాక బ్యాటరీ స్థాయి 80 శాతానికి తగ్గిందని, అసలు ఎన్నికల సమయంలో 99 శాతం చూపడానికి కారణం వివరించాలని వైయస్సార్ సీపీ నేతలు కోరారు.
- పరిశీలనకు తీసుకొచ్చిన ఈవీఎంలలో ఎన్నికల డేటాను తొలగించామని, వీవీప్యాట్ స్లిప్పులను కాల్చివేశామని అధికారులు చెప్పడంతో నాయకులు షాక్ అయ్యారు.
- ఇప్పటికే ఫిర్యాదులు చేసి, పరిశీలన ఫీజు కూడా చెల్లించినప్పుడు సంబంధిత డేటా, స్లిప్పులను ఎందుకు భద్రపరచలేదని వైయస్సార్ సీపీ అభ్యర్థులు ప్రశ్నించారు.
- బ్యాటరీ స్థాయిపై తమ సందేహాలకు సమాధానం ఇవ్వకుండా మాక్ పోలింగ్‌కే పరిమితం కావడాన్ని బెల్లాన చంద్రశేఖర్ అంగీకరించకపోవడంతో పరిశీలన నిలిచిపోయింది.
- తాము లేవనెత్తిన అంశాలపై సమగ్ర విచారణ జరిపి, ఈవీఎంల పనితీరుపై స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని వైయస్సార్‌సీపీ అభ్యర్థులు డిమాండ్ చేశారు.
- ఈవీఎంల పనితీరుపై ఇచ్చిన ఫిర్యాదులను వెనక్కి తీసుకోవాలని వైయస్సార్‌సీపీ అభ్యర్థులపై అధికారులు ఒత్తిడి తెచ్చారు.
- ఫిర్యాదులను ఉపసంహరించుకుంటే పరిశీలన కోసం చెల్లించిన ఫీజును తిరిగి ఇస్తామని అధికారులు చెప్పినట్లు అప్పట్లో బెల్లాన చంద్రశేఖర్ తదితరులు వెల్లడించారు.

ఈవీఎం, వీవీ ప్యాట్ల ఓట్లను ఎందుకు లెక్కించరు?

'ఒంగోలు నియోజకవర్గం పరిధిలోని 12 బూత్‌లలో ఈవీఎం, వీవీ ప్యాట్ల ఓట్లను లెక్కించాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. కానీ ఈసీ మాక్ పోలింగ్ నిర్వహిస్తామంటోంది. ఈవీఎం ఓట్లను.. వీవీ ప్యాట్ల ఓట్లను ఎందుకు లెక్కించరు? రెండింటినీ ఎందుకు మ్యాచ్ చేయరు?' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీడియా సమావేశంలో ఈసీని నిలదీశారు. ఈసీ తీరు వల్ల అనుమానాలు మరింత పెరుగుతున్నాయన్నారు. ఈవీఎంలపై తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. *'కోర్టులో వైఎస్సార్‌సీపీ వేసిన కేసులు నడుస్తున్నాయి. ఇప్పటికీ మేము అడిగే ప్రాథమిక ప్రశ్న ఒక్కటే.. ఒంగోలు నియోజకవర్గంలోని 12 బూత్‌లలో ఈవీఎంలు.. వీవీప్యాట్ల సంఖ్యను మ్యాచ్ చేయాలని కోరాం. నిజంగానే ఎన్నికల కమిషన్‌మనసులో కల్మషం లేకపోతే మ్యాచ్ చేసి చూపించొచ్చు కదా? మా నందేహాలే కాకుండా దేశంలోని అందరి నందేహాలు నివృత్తి అవుతాయి?. కానీ, ఇదే ఈసీనైకోర్టులో.. నుప్రీంకోర్టు తీర్పును వక్రీకరించేలా వ్యవహరించింది. నుప్రీంకోర్టు ఈవీఎం, వీవీప్యాట్ల నంబర్లను వెరిఫై చేయమని చెప్పలేదని, మాక్ పోలింగ్ మాత్రమే చేయమని చెప్పిందని మాట్లాడుతోంది. ఎన్నికలు అయిపోయిన తర్వాత మాక్ పోల్ చేయడం వల్ల ఏం సాధిస్తాం. ఈవీఎంలోని నంబర్.. వీవీప్యాట్‌లను మ్యాచ్ చేయకపోవడంతోనే అనుమానాలు పెరుగుతున్నాయి. అరు నెలలు దాటేస్తే వీవీప్యాట్లపై ఇంక్ పోతుందేమోనని ఎదురు చూస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇది అన్యాయం. అమెరికా, యూకేతో సహా 90 శాతం అభివృద్ధి చెందిన దేశాల్లో పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు జరుగుతున్నాయి. అందుకే ప్రజాస్వామ్యం అన్నది ప్రబలంగా ఉండటం కాదు.. అది ప్రబలంగా ఉన్నట్లు కనిపించాలి. ప్రజాస్వామ్యంలో విలువలను నిలబెట్టాలి.'* అని జగన్ నృష్టం చేశారు.

- ఈసీని నిలదీసిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

18-10-2024

